విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ప్రభుత్వం మొండి వైఖరితో ఉంటే అత్యవసర సేవలు నిలిపివేస్తాం

విశాలాంధ్ర-గుంటూరు : మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం మొండి వైఖరితో ఉంటే అత్యవసరసేవలను సైతం నిలిపివేస్తామని ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ - టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు అన్నారు. గత కొన్ని రోజుల క్రితం మున్సిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ మీడియాతో మాట్లాడుతూ సమ్మెలో ఇంజనీరింగ్ విభాగం కార్మికులు టౌన్ ప్లానింగ్ విభాగం కార్మికులు పాల్గొనడం లేదని ప్రకటించడం జరిగిందని, అయితే మున్సిపల్ రంగంలో ఉన్న ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాలలో 28 రకాల పనులు చేసే కార్మికులు మూడో తేదీ నుంచి సమ్మెబాట పట్టారని ప్రభుత్వం గమనించాలన్నారు. తక్షణమే ప్రభుత్వం కార్మిక సంఘాలను చర్చలకు పిలిచి డిమాండ్లను పరిష్కరించాలని మధుబాబు కోరారు. లేనిపక్షంలో అత్యవసర సేవలైన స్ట్రీట్ లైటింగ్ ఆన్ అండ్ ఆఫ్, మంచినీటి సరఫరాను కూడా నిలుపుదల చేసి సమ్మెలో పాల్గొనాలని కార్మికులందరికీ పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. అంతవరకు తెచ్చుకోకుండా ప్రభుత్వం వెంటనే కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. సమ్మెలో భాగంగా శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ విభాగాలలో పనిచేసే స్ట్రీట్ లైటింగ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, టౌన్ ప్లానింగ్, పార్కు కార్మికులు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, వాల్ ఆపరేటర్లు, లీకు వర్కర్లు, అటెండర్స్ పెద్దఎత్తున పాల్గొన్నారు. స్ట్రీట్ లైటింగ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మంచినీటి సరఫరా కార్మికులు, కంప్యూటర్ ఆపరేటర్లు సమ్మెకు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ కోటి బాబు, ఏసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల మానవహారం

విశాలాంధ్ర-తాడికొండ: అక్రమ అరెస్టులను నిరసిస్తూ అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు చేస్తున్న నిరాహార దీక్ష శుక్రవారం 25వ రోజుకు చేరింది. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తాడికొండ పోలీస్ స్టేషన్ సమీపంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు దీక్షలు చేపట్టారు. విజయవాడలో వీఆర్ ఏల నిరసన ఉండటంతో సీఐటీయూ నాయకులు ఎడ్లపల్లి గాంధీ, రామ్మోహన్‌లను పోలీసులు వేకువ జామున అదుపులోకి తీసుకున్నారు. గాంధీ, రామ్మోహన్‌లను విడుదల చేయాలని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు కోరారు. అనంతరం నిరసనగా మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, ఆటో వర్కర్ సీనియర్ నాయకులు కే జగన్ పాల్గొన్నారు.

గుంటూరు ఈస్ట్ 7వ మండలం అధ్యక్షునిగా తిరువళ్యూర్ వెంకటరమణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు తూర్పు బీజేపీ 7వ మండలం అధ్యక్షునిగా తిరువళ్యూరు వెంకట రమణ రెండవ సారి ఎంపికైయ్యారు. దీంతో తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్ల ప్రజలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం బీజేపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్రకుమార్ వెంకట రమ ణకు నియామకపత్రాన్ని అందజేశారు. వనమా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ బీజేపీ పార్టీలో క్రియా శీలకంగా 2021 నుంచి పని చేస్తున్న వెంకటరమణ ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా పని చేసిన అనుభవం ఉందన్నారు. నాపై నమ్మకం ఉంచి 7వ మండలం అధ్యక్షునిగా ఎంపిక చేసిన డాక్టర్ ఉమాశంకర్, షేక్.రఫీ, శ్రీధర్, శ్రీనివాసరెడ్డి, యడ్లపాటి స్వరూపరాణి, నాయకులందరికీ తెలియజేశారు.

ఘనంగా గీతా మందిరం చైర్మన్ రత్నప్రసాద్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక ఆర్.అగ్రహారంలోని కన్యకా పరమేశ్వరి ధర్మసత్ర సంఘం ఆవరణలో ఉన్న గీతా మందిరం చైర్మన్, 32వ డివిజన్ అధ్యక్షులు వెలుగూరి అభయశ్రీ రత్నప్రసాద్ 55వ పుట్టినరోజు వేడుకలు స్నేహితులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నడుమ శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయ ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు ముఖ్య అతిథులుగా విచ్చేసి కేక్ కట్ చేసి రత్నప్రసాద్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో వ్యాపారవేత్తలు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ సభ్యులు కొత్తపేట శివాలయం చైర్మన్ సతీష్, శివాలయం సభ్యులు, కన్యకా పరమేశ్వరి మాజీ చైర్మన్ చిన్ని పాల్గొన్నారు.

ఈ నెల 9 వరకు 'మైన్ డైమండ్స్' ప్రదర్శన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక లక్ష్మీపురం మెయిన్ రోడ్డులో ఉన్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూ మ్‌లో ఈ నెల 9వ తేదీ వరకు 'మైన్ డైమండ్స్' ప్రదర్శన జరగ నుంది. ఈ ప్రదర్శనను రమేష్ హాస్పిటల్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ హరిత, ప్రముఖ వ్యాపారవేత్త పెద్ది రమణారావు శుక్రవారం సాయంత్రం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఉంచి మైన్ డైమండ్స్ తిలకించి వాటి ప్రాముఖ్యతను ఆ స్టోర్ హెడ్ నదీర్, మార్కెటింగ్ మేనేజర్ గోపీ కిరణ్‌లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ హరిత, రమణా రావు మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో రోజువారీగా ధరించే బంగారు ఆభర ణాలు, లైట్ వెయిట్ ఆభరనాలు, పురు ఋల ఆభరణాలు, ప్లాటినం ఆభర ణాలు ఈ ప్రదర్శనలో సరసమైన ధరలకు అందుబాటులో ఉంటాయన్నారు. పాత డైమండ్స్ ఆభరణాల మార్పిడిపై 100 శాతం విలువ, కొత్త డైమండ్ కొనుగోలుపై 25శాతం తగ్గింపు ఉంటుందని వారు పేర్కొన్నారు. నాణ్య మైన ఆభరణాలు అందించటంతో పాటు ఉచిత భీమా బైబాక్ వంటి ఆఫర్లు ఉన్నట్లు తెలిపారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా & రూరల్ మండలం, గోరంట్ల, పాండురంగనగర్ 1 వలైను నివాసి **ఆతుకూరి నాగేశ్వరరావు గారి భార్య విజయలక్ష్మి గారి** సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునదేమనగా, నా క్లయింటు వగైరా **ది: 25-01-2016**న దస్తావేజు నెం: **735/2016** రుగా గుంటూరు యస్.ఆర్.ఓ ద్వారా గుంటూరు డి & సబ్.డి, జి.యం.సి ఏరియాలో చేరిన గుంటూరు గ్రామ డి నెంబర్లు: **482/ఎ-1బి2 మరియు 482/ఎ- 2ఎ1ఎ & 1బి** విరుజుమలె ప్లాటు నెం:8లో చ.గ. **223** లు ఖాళీ నివేశన స్థలము కలదు. అట్టి ఆస్తికి చెందిన దస్తావేజులలో ఒక ఒరిజినల్ లింకు సవరణ దస్తావేజు నెం: **4831/2018** యస్.ఆర్.ఓ. గుంటూరును నా క్లయింట్ గోరంట్ల లో జిరాక్స్ నిమిత్తము ది: 28-12-2023 న తీసుకొని వెళ్ళి జిరాక్స్ తీసుకొని ఇంటికి వచ్చు సమయంలో ఎక్కడో పోయినది. ఆ చుట్టుపక్కల ఎంత వెతికిన దొరకలేదు. కావున సదరు ఒరిజినల్ లింకు సవరణ దస్తావేజు ఎవరికైనా దొరికిన యడల ఈ క్రింది అడ్రస్ నందు అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లుకాక సదరు దస్తావేజును ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు జరిపిన నా క్లయింటు తీసుకోను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయటమైనది.

డి.బాస్కర రెడ్డి,
అడ్వకేట్, జిల్లా కోర్టు ఎదురు, గుంటూరు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తాం

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కూడా మున్సి పల్ కార్యాలయం ఎదుట ధర్నా కొనసాగింది. మున్సిపల్ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్న వరపు ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరునెలల లోపు పర్మినెంట్ చేస్తానని, సమాన పనికి సమాన వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆరోపించారు. ఇప్పటికే పలుమార్లు మున్సిపల్ శాఖా మంత్రులు, మున్సిపల్ ముఖ్య కార్యదర్శికి వినతిపత్రాలు ఇచ్చామని, పలుమార్లు చర్చలు జరిపినా, పలు అందోళన కార్యక్రమాలు నిర్వహించినా స్పందించలేదన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెకు దిగాల్సి వచ్చిందని వివరించారు. అన్ని ధరలు పెరిగిన నేపథ్యంలో కార్మికుల సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకొని సానుకూలంగా స్పందించా లని, లేకపోతే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం, ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లల మర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సి పల్ కార్మికులు వారి ప్రాణాలు పణంగా పెట్టి మురికి కుప్ప లుగా ఉన్న నగరాలను, పట్టణాలను, గ్రామాలను శుభ్రం చేస్తూ, నగరాలను సుందరీకరణగా చేస్తుంటే వారి సమ స్యలను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పడుతు ఒందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ మొత్తం చెత్త ఆంధ్రగా మారుతు ందన్నారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి కోట దుర్గారావు, తాడిశెట్టి శ్రీనివాసరావు, హరి బాబు, దుపటి రాయుడు, ముద్రబోయిన కృష్ణ, వెల్పూరి తులసీ దాస్, కూరగంటి సుకన్య, వద్దంటే లక్ష్మి, గుర్రం నరసిం హారావు, దనేలు కోటేశ్వరరావు, గండికోట వెంకటేశ్వర రావు, జలసూత్రం లక్ష్మి, అప్పారావు, కృష్ణ, నరసయ్య పాల్గొన్నారు.

11వ రోజు మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర-తెనాలి : మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, తెనాలి ప్రాంతీయ శాఖలు సంఘీభావం తెలియజేశారు. యుటిఎఫ్ పక్షాన రాష్ట్ర కౌన్సిలర్ యస్.బసవేశ్వరరావు మాట్లా డుతూ మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ స్సోర్సి ంగ్ కార్మికుల సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని, సీఐటీయూ ఆధ్వర్యంలో జరుగు తున్న ఈ సమ్మెకు అన్ని ఇతర ప్రజాసంఘాల మద్దతుతో సమ్మె ఉధృతం చేస్తామని చెప్పారు. యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టిఎస్ఎన్ఎల్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సమస్యలు పరిష్కరించే విధంగా చర్చలు జరపాలని లేని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పి.సౌజన్య, ప్రదీప్‌చంద్, ప్రేమ్‌కుమార్, ప్రసన్న కుమార్, స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులు 11రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానవేతం, పెన్షన్‌లు అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నా అమలు చేయకపోవడం వల్లనే కార్మికులు గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మె చేయాల్సి వస్తుందని మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో రైతు సంఘం ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. దీని వలన పట్టణంలోని ప్రజల ఆరోగ్యాల మీద ప్రభావం పడే అవకాశం ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, మంగళగిరి వెంకటేశ్వర్లు, ఉన్నవ సుధాకర్, ఆర్. వెంకటేశ్వర్లు, జయలక్ష్మి, సుభద్ర, పద్మ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీఎస్‌ఓ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక రెడ్డిపాలెంలోని శ్రీచైతన్య రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ (ఐఎన్‌టీఎస్‌ఓ) పరీక్షలో రెడ్డిపాలెం శ్రీచైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. తమ పాఠశాల నుంచి మ్యాథ్స్‌కు 68 మంది విద్యార్థినీ, విద్యార్థులు, అలాగే సైన్స్ ఒలింపియాడ్‌కు 61మంది, జనరల్ నాలెడ్జ్ ఒలింపియాడ్‌కు 87 మంది, ఈటీఎస్‌ఓకు 106, ఏటీఎస్‌ఓకు 31 మంది మొత్తంగా 353 మంది విజేతలుగా నిలిచి రెండవ స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ టి.ముని సరిత తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులను శ్రీచైతన్య ఏజీఎం ఎన్.అంజయ్య, ప్రిన్సిపల్ ముని సరిత అభినందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ అకడమిక్ డీన్ నాగరాజు, కో-ఆర్డినేటర్ మూర్తి, పాఠశాల ఇన్‌ఛార్జ్ వెంకట్, ఏఓ రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పట్టణం, ఐతానగర్‌లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. జిల్లా మలేరియా అధికారి తలాటం మురళికృష్ణ, సుబ్బరాయణంలు ఈ కార్యాక్రమాన్ని పర్యవేక్షించారు. సచివాలయ సిబ్బంది, ఆరోగ్యసిబ్బంది కలిసి ఫ్రైడే డ్రైడే పై నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రజలకు నీటి నిల్వలు వలన దోమలు చేరతాయని వాటి వలన వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి, రాజు నాయక్, సబ్ యూనిట్ ఆఫీసర్లు, శ్రీకంఠ ఉమాకాంత్, వంగల పున్నారెడ్డి, అందె బాలచంద్రమౌళి, మల్లేశ్వరరావు, దీపాల శ్రీనివాసరావు, ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

7న ఉపకార వేతనాలు బహుకరణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: శ్రీ కాకతీయ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన స్థానిక కేఎల్‌పీ పబ్లిక్ స్కూల్ ఆడిటోరియంలో ఉపకార వేతనాలు బహుకరణ కార్యక్రమం జరుగుతుందని ఆ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య తెలిపారు. శుక్రవారం కేఎల్‌పీ స్కూల్ సమావేశ మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో బసవపున్నయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. 300 మంది విద్యార్థినీవిద్యార్థులకు సుమారు రూ.50 లక్షలు బ్యాంకు చెక్కుల రూపంలో ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుట్టగుంట వేణుగోపాల్, రామినేని కోటేశ్వరరావు, వడ్లమాని గోవర్ధన్ పాల్గొన్నారు.

మరియదాసు భౌతికకాయానికి నివాళులర్పించిన వెంకట్రావు

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి ముగ్గురోడ్డు 14వ వార్డులో మాకం మరియదాసు శుక్రవారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మరియదాసు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీఎన్‌టీయూసీ అధికార ప్రతినిధి అద్దంకి మురళి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుదాల రవి, అప్పయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS VIJAYAWADA
Dispute/ACP No. 198 of 2022

Between:
Rowfin Chit Funds Pvt Ltd
Peddibhotla Vari Street, Governorpet
rep. by It's Foreman Managing Director
Chanumolu Krishna Rao
Son of Rama Rao **- DISPUTANT**
AND
Vesapogu Madhu Babu and others
- OPPONENTS

To,
Chennupati Anusha
Wife of Rama Krishna
R/o. Pedaparimi Post,
Thulluru Mandal, Guntur District
(Opponent No. 2)

Please take notice that the above claim petition had filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to you and posted the case to **23-01-2024** for your appearance. So you are here by requested to appear before Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 56-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on **23-01-2024 at 10- 30 A.M.** in person, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble Deputy Registrar of Chits, Vijayawada)
Date of Adjournment: 23-01-2024

A. PRASOON KUMAR, Advocate, Vijayawada

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS VIJAYAWADA
Dispute/ACP No. 239 of 2022

Between:
Rowfin Chit Funds Pvt Ltd
Peddibhotla Vari Street, Governorpet
rep. by It's Foreman Managing Director
Chanumolu Krishna Rao
Son of Rama Rao **- DISPUTANT**
AND
Vesapogu Ratnam Babu and others
- OPPONENTS

To,
Chennupati Anusha
Wife of Rama Krishna
R/o. Pedaparimi Post,
Thulluru Mandal, Guntur District
(Opponent No. 4)

Please take notice that the above claim petition had filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to you and posted the case to **23-01-2024** for your appearance. So you are here by requested to appear before Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 56-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on **23-01-2024 at 10- 30 A.M.** in person, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble Deputy Registrar of Chits, Vijayawada)
Date of Adjournment: 23-01-2024

A. PRASOON KUMAR, Advocate, Vijayawada

జన్ భాగిదారి కార్యక్రమాలను విజయవంతం చేయాలి : కలెక్టర్ వేణుగోపాల రెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: విజయవాడ నగరంలోని స్వరాజ్ మైదాన్ వద్ద 125 అడుగుల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని జనవరి 19వ తేదిన ఆవిష్కరించే కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జనవరి 9 నుండి 18వ తేది వరకు జన్ భాగిదారి కార్యక్రమం క్రింద జిల్లాలో చేపట్టవలసిన కార్యక్రమాలు విజయవంతం అయ్యేటట్లు అధికారులు సమన్వయం తో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నందు జన్ భాగిదారి కార్యక్రమాలపై అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 9 నుండి 18వ తేది వరకు పది రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో రోజువారీగా ప్రభుత్వం సూచిం చిన విధంగా కార్యక్రమాలు నిర్వహించాల్సి వుందన్నారు. ఇందులో భాగంగా స్కూల్ విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, క్విజ్, చర్చాగోష్ఠి కార్యక్రమాలపై పోటీలు నిర్వహించాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాల వద్ద సుందరీకరణ పనులు చేపట్టి విగ్రహానికి పూలమాలలు వేయడం, ప్రజలతో భారత రాజ్యాంగ ప్రియాంబల్ ప్రతిజ్ఞ చేయించడం చేపట్టాలన్నారు. ఈ నెల 7 వ తేది నుండి 11 వ తేది లోపు సచివాలయ స్థాయిలో స్థానిక ప్రజలతో సచివాలయాల్లో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్. అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి వారి అడుగుజాడల్లో నడుస్తామని ప్రతిజ్ఞ చేపట్టవలసి వుంటుందని తెలిపారు. జన్ భాగిదారి కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించి విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. డీఆర్డీఏ, మెప్మా ప్రాజెక్టర్ డైరెక్టర్లు హరిహరనాథ్, వెంకటనారాయణ, డీడీ సాంఘీక సంక్షేమ శాఖ మధుసూధనరావు, డిఈఓ శైలజ, అదనపు కమిషనర్ లక్ష్మీశివజ్యోతి పాల్గొన్నారు.

మంత్రి రజినిని సాగనంపడం ఖాయం

- టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మంత్రి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త విడదల రజినికి పశ్చిమ నియోజకవర్గ ఓటర్లు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, టీడీపీ బీసీ సీనియర్ నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య అన్నారు. శుక్రవారం స్థానిక గుజ్జనగుండ్ల సెంటర్లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ శేషయ్య మాట్లాడారు. ఓటర్ నమోదులో ప్రభుత్వ అండదండలతో రజిని పశ్చిమ నియోజకవర్గ ఓటరుగా నమోదయిందని విమర్శించారు. శ్యామల నగర్‌లో అనుమతులు లేకుండానే భవనాన్ని నిర్మిస్తూ నిబంధనలకు పాతర వేసిందని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల అండతో మంత్రిగా, శాసనసభ్యురాలిగా రజనీ రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రజా చైతన్యానికి మారుపేరైన పశ్చిమ నియోజకవర్గంలో రజిని ఆటలు సాగవని అన్నారు.

రూ.14 లక్షల వ్యయంతో సీసీ రోడ్లకు శంఖు స్థాపన చేసిన నూరి ఫాతిమా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అభివృద్ధి చెందు తున్న తూర్పు నియోజక వర్గన్ని చూసి టీడీపీ నేతలు ఈర్ష్య పడుతున్నారని తూర్పు నియోజకవర్గం సమన్వయ కర్త నూరి ఫాతిమా అన్నారు. శుక్రవారం తూర్పు నియోజకవర్గంలోని 57వ వార్డు మద్దిరాల కాలనీలో సుమారు రూ.14 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లకు శంఖు స్థాపన కార్పొరేటర్ పఠాన్ రిహానతో కలిసి శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా నూరి ఫాతిమా మాట్లాడుతూ.గత ప్రభుత్వాలు కమీషన్లకు కక్కుర్తి పడి సగం సగం పనులు చేసి ప్రజలను ఇబ్బంది పెట్టారని ధ్వజమెత్తారు. అయితే వైఎస్ జగన్ పాలన వచ్చిన తరువాత అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తవుతున్నట్లు చెప్పారు. 57వ వార్డు అధ్యక్షులు నూర్‌ఖాన్, వైసీపీ నాయకులు రెడ్డి, ఉషా, అమర్నాథ్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు గుంటూరుజిల్లా, తాడికొండ(మం), కంతేరు గ్రామ కాపురస్తురాలు కనపర్తి రమేష్ గారి భార్య రూతుమెర్సీ గారి సూచనలమేరకు తెలియజేయునది నాక్లయింటు ది.10-12-2023న ఉ:గం॥11-00ని॥ల సమయంలో కంతేరు నుండి తాడికొండకు ఆటోలో ప్రయాణం చేయుచుండగా తన ఇంటికి చెందిన అనగా గుంటూరు డి॥, తాడికొండ సబ్.డి॥&(మం), కంతేరుగ్రామ డి.నెం. 233లో చ.గ.97లు స్థలము అందలి ఇంటికి చెందిన ఒరిజినల్ లింకు విక్రయ ద.నెం.94/1996 యస్.ఆర్.ఓ. తాడికొండ గల దాఖ్యమెంట్‌ను పోగొట్టుకొనియున్నారు. కావున ఎవరికైనా దొరికిన యెడల నాక్లయింటుకు గాని, ఈ క్రింది అడ్రస్ నందు గాని అందజేయగలరని, అట్లుగాక సదరు దస్తావేజును దుర్వినియోగ పరచిన యెడల నా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు భాద్యులు అగుదురు.

చాగంటి రఘురామి రెడ్డి, అడ్వకేట్
7/4 అరండల్‌పేట, గుంటూరు. సెల్: 9848365050

కలెక్టర్ చొరవతో మంగళగిరి చేనేతకు మలుపు

- కలెక్టర్‌ను సత్కరించిన అప్పిరెడ్డి, గిరిధర్, నూరి, చిరంజీవి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు జిల్లాలోని మంగళగిరి చేనేత చీరలు, ఫ్యాబ్రిక్స్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక మైన ఒన్ డిస్ట్రిక్ ఒన్ ప్రోడక్ట్ జాతీయ స్పెషల్ మెన్షన్ అవార్డును అందుకున్న జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డికి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి శుభాకాంక్ష లు తెలియజేశారు. శుక్రవారం ఎమ్మెల్యే మద్దాళి గిరి, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూరి ఫాతిమా, మంగళగిరి ఇన్‌ఛార్జ్ గంజి చిరంజీవితో కలిసి లేళ్ళ అప్పిరెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ అత్యంత నాణ్యత, అత్యుత్తమ మన్నికకే కాక మన సంస్కృతీ సంప్రదాయాలకు మంగళగిరి చేనేత వస్త్రాలు చక్కని చిహ్నాలని అన్నారు. ఉత్పత్తి అయిన వస్త్రాల అమ్మకాల కోసం గుంటూరు రైల్వేస్టేషన్లో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయటంతో పాటు, ప్రతి సోమవారం జిల్లా కేంద్రం కలెక్టరేట్‌లో జరిగే స్పందన కార్యక్రమంలో కూడ వస్త్రాల విక్రయాల కౌంటర్ ఏర్పాటు చేసి విస్తృత స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యం కల్పించటానికి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని పేర్కొన్నారు.

అవసరం లేని వస్తువులు తొలగించాలి : సంయుక్త కలెక్టర్ రాజకుమారి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలోని ఖజనా కార్యాలయల్లోని స్ట్రాంగ్ రూములలో ప్రభుత్వ శాఖలు భద్రత పరిచిన వస్తువులను పరిశీలించి అవసరం లేని వస్తువులను తక్షణమే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఖజనా కార్యాలయాల్లో స్ట్రాంగ్ రూములలో భద్రపరచిన వస్తువుల సమీక్ష, తనిఖీ, డిస్పోజల్, రిటెన్షన్ పై జిల్లా స్థాయి కమిటీ సమీక్షా సమావేశం సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సాధరణ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ మెటీరియల్ నిల్వ చేయటానికి స్ట్రాంగ్ రూములు స్థలభావం ఏర్పడతుందని, ప్రస్తుతం స్ట్రాంగ్ రూములోని అవసరం లేని వస్తువులను సంబంధిత శాఖలు తొలగించేలా పర్యవేక్షణ చేయటానికి జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ట్రెజరరీ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జిల్లా ట్రెజరీలో, సబ్ ట్రెజరీలలో భద్రపర్చిన వస్తువులను శాఖల వారీగా వివరాలు ఇప్పటికే అందిం చటం జరిగిందని, వీటిలో తిరిగి తీసుకునేవి, డిస్పోజల్ చేసేవి, భద్రపర్చాల్సిన వాటి వివరాలను జనవరి 10వ తేది నాటికి అందిస్తే జిల్లా స్థాయి కమిటీ పరిశీలించి ఉత్తర్వులు జారీ చేస్తుందన్నారు. సమావేశంలో జిల్లా స్థాయి కమిటీ కన్వీనర్, జిల్లా ఖజనా శాఖ ఉప సంచాలకులు రాజగోపాల్, జిల్లా కోర్టు అధికారి సూరిబాబు, జిల్లా రిజిస్ట్రార్ (స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్స్) శైలజ, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖరరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి శైలజ, కలెక్టరేట్ ఏవో పూర్ణచంద్రరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

భూయాజమాన్య హక్కు చట్టం రద్దుచేయాలి

విశాలాంధ్ర-తెనాలి : భూయాజమాన్య హక్కు చట్టంపై హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులలో చట్టం రద్దుపై స్పష్టత లేదని ఆ చీకటి చట్టం రద్దయ్యేవరకు ప్రభుత్వంపై నిరసన దీక్ష కొనసాగిస్తామని తెనాలి బార్ అసోసియేషన్ నాయకులు తెలి పారు. శుక్రవారం తమ నిరవధిక నిరసన దీక్షను కోర్టు వద్ద ఉన్న శిబిరంలో కొనసాగించారు. ఈ దీక్షలో న్యాయవాదులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన కుంచెనపల్లి గ్రామానికి చెందిన అమర రత్నరావు s/o. సూర్య నారాయణ ఈ క్రింద ఉదహరించిన షెడ్యూల ఆస్తి మంగళగిరి రిజిష్టర్ ఆఫీస్‌లో రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం.1881/2010 తేది 22/3/2010 నాటి నుండి నేటి వరకు స్వాధీనంలో ఉన్నటువంటి భూమికి పట్టాదారు పాస్‌బుక్‌నకు అర్జీ పెట్టుకుంటున్నారు.

ఈ షెడ్యూల్ ధఖలు ఆస్తిపై పాస్ పుస్తకాలు జారీచేయు నిమిత్తం ఎవరికైనా అభ్యంతరం ఉన్న యెడల ఐదు రోజులలో తెలియజేయగలరు.

షెడ్యూలు: తాడేపల్లి మండలం, కొలనుకొండ గ్రామ పంచాయితీలో సర్వే నెం. 116/2, 1.04 సెంట్లుకు హద్దులు

తూర్పు: అమర వెంకట నాగేంద్రం భూమి ; దక్షిణం: పాలిమేర డొంక ; పడమర: ఆరెపల్లి బ్రహ్మంగారి భూమి ; ఉత్తరం: కొమిరి శెట్టి రోశయ్య, రాంబాబుగార్ల భూమి

ఈ హద్దుల మధ్య య.1.04 సెంట్లు

ఎమ్. సురేష్ బాబు, M.A., L.L.B.,
అడ్వకేట్
డో.నెం. 6-30-124, లాగూర్ స్టాట్యూ దగ్గర, 10/4, అరండల్‌పేట, గుంటూరు-522002
సెల్: 9642676271

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిస్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

గుంటూరు జిల్లా (పాత) : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 21-3-53, రాజాబిల్డింగ్, మొదటి అంతస్తు, ఎస్‌కెపి వీధి, గుంటూరు-522 003, గుంటూరు జిల్లా. ఎ.పి. ఫోన్ : 0863-2356700. తేది : 17-01-2024 సమయం : మధ్యాహ్నం 2.00 గంటలకు.

చెరుకుపల్లి: 14005 14241 14281 14502 14646 14678 14704 14763 14814 14817 14842 14843 14853 14867 14879 14913 14932 14940 14956 14987 14996 15034 15035 15053 15058 15068 15079 15084 15092 15099 15106 15119 15132 15136 15145 15150 15151 15156 15160 15195 15196 15197 15198 15205 15222 15228 15250 15251 15257 15259 15266 15280 15282 15298 15329 15342 15362 15363 15377 15392 15402 15407 15408 15410 15414. **చిలకలూరిపేట:** 7645 10062 10063 10206 10223 10395 10620 10670 10681 10685 10718 10742 10748 10763 10777 10779 10783 10789 10797 10799 10801 10813 10818 10824 10834 10844 10847 10881 10914 10915 10926 10927 10933 10946 10978 10987 10990 11021 11024 11025 11034 11039 11040 11042 11043 11050 11081 11089 11095 11096 11102 11103 11105 11106 11107 11109 11115 11121 11137 11147 11152 11154 11203 11205 11214 11243 11244 11246 11269 11275 11276 11317 11318 11337 11341 11378 11392 11393 11394 11415 11418 11428 11445 11453 11455 11474 11489 11498 11506 11545 11549 11555 11561 11564 11574 11579 11583 11585 11587. **గుంటూరు:** 17237 17365 17379 17386 17390 17391 17392 17395 17396 17397 17409 17431 17434 17436 17441 17443 17447 17449 17451 17456 17457 17458 17459 17473 17477 17496 17657 17692 17707 17717 17735 17772 17774 17775 17847 17863 17902 17905 17936 17976 18024 18031 18034 18062 18064 18133 18148 18197 18228 18230. **పిడుగురాళ్ళ:** 9904 10016 10018 10082 10088 10097 10107 10110 10130 10255 10266 10289 10299 10300 10357 10363 10367 10393 10403 10467 10501 10558 10569 10584 10590 10608 10631 10633 10649 10650 10656. **రేపల్లె:** 7084 7085 7666 7919 8982 9585 9628 9668 9669 9670 9671 9686 9694 9700 9701 9703 9704 9707 9710 9715 9716 9735 9751 9768 9798 9804 9822 9871 9934 9935 9973 9987 9994 10012 10014 10078 10091 10128 10137 10145 10161 10202 10280 10304. **సత్తెనపల్లి:** 6243 7947 7974 8035 8045 8073 8095 8098 8106 8114 8125 8127 8134 8137 8170 8172 8191 8202 8205 8220 8253 8272 8287 8288 8291 8298 8303 8305 8314 8329 8330 8349 8359 8360 8379 8383 8385 8386 8387 8388 8389 8390 8404 8406 8418 8425 8426 8433 8436 8458 8462 8463 8465 8466 8470 8471 8480 8516. **తెనాలి:** 2896 2914 2960 2968 3002 3034 3068 9344 9628 9720 9731 9746 9756 9787 9794 9795 9797 9798 9836 9846 9865 9871 9879 9916 9932 9939 9940 9950 9952 9955 9956 9964 9971 9986 9988 10005 10041 10055 10069 10082 10083 10086 10094 10095 10099 10100 10104 10106 10110 10115 10118 10126 10131 10132 10135 10138 10167 10170. **వినుకొండ :** 11759 11914 12002 12298 12473 12619 12645 12654 12697 12734 12750 12751 12767 12770 12831 12838 12844 12849 12860 12861 12862 12866 12881 12889 12894 12897 12916 12918 12932 12937 12939 12941 12951 12957 12961 12986 12989 12991 12994 12998 12999 13000 13002 13005 13012 13014 13019 13022 13027 13047 13052 13079 13091 13102 13131 13135 13138 13144 13149 13152 13153 13155 13157 13158 13184 13188 13207 13222 13228 13233 13243 13249 13250 13354 13359 13378 13393 13395 13406 13440 13474 13504 13511 13530 13532 13534 13540 13545 13546 13556 13562 13566 13584 13586 13591 13595 13608 13612 13613 13615 13616 13617 13637 13641 13665 13690 13697 13700.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరునటి రోజు ఆఫీసు పనివేయు వేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేది, స్థలం మార్పుటకు కంపెనీ వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం **16-01-2024**వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : **0866-2435456**

తేది: 06-01-2024 విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె విరమించము

విశాలాంధ్ర వినుకొండ : ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ సమస్యలు పరిష్కరించే వరకు అంగన్వాడీ సమ్మె కొనసాగు తుందని పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏఐటీయూసీ నాయకులు ఏ.మారుతి వరప్రసాద్ అన్నారు. శిబిరం సందర్శిం చిన అయన శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. స్థానిక సురేష్ మహల్ రోడ్‌లో అంగన్వాడీ సమ్మె 25వ రోజుకు చేరుకున్న సందర్భంగా శుక్రవారం ప్రభుత్వం డెడ్ లైన్ విధించి అందరూ విధులలో చేరాలి అని అధికారులు తాకీదులు పంపారు. అందుకు కార్యకర్తలందరూ మేము సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె విరమించము అని ఖచ్చితంగా మా సమ్మెను కొనసాగిస్తామని తెలియజేశారు. శుక్రవారం మద్దతుగా ఏఐటీయూసీ నాయకులు సీఐటీయూ నాయకులు ఏ మారుతి వరప్రసాద్, సీఐటీయూ హనుమంతరెడ్డి, ఆంజనేయులు, శివరామకృష్ణ, రైతు సంఘం నాయకులు ఆశీర్వాదం, సత్యనారాయణ జిల్లా కోశాధికారి లక్ష్మీ ప్రసన్న, శారమ్మ, మున్ని, ఉమా, శంకరి, కృష్ణకుమారి, నిర్మల, శ్రీదేవి, జి పద్మ , అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఈద్గా స్థలాన్ని ప్రభుత్వ రికార్డుల్లో నమోదు

విశాలాంధ్ర వినుకొండ : ఎన్నో దశాబ్దా లుగా మన వినుకొండ ప్రాంతంలో ముస్లిం లు నమాజ్ చేసుకుంటున్న ఈద్గా స్థలాన్ని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు సహకారంతో సర్వే చేయించి ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేయించుకుని వినుకొండ ఎమ్మార్వో ఆధ్వర్యంలో శుక్రవారం శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు సమక్షంలో ఎమ్మార్వో చేతుల మీదుగా వినుకొండ ముస్లింమత పెద్దలకు వినుకొండ పట్టణ ముస్లిం కౌన్సిలర్లు వినుకొండ పట్టణ ముస్లిం నాయకుల సమక్షంలో అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు ముస్లిం నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా పరిష్కారం కానటువంటి ఈద్గా స్థలాన్ని సర్వే చేయించి ప్రభుత్వ రికార్డుల్లోమొత్తం ఈద్గా స్థలం యొక్క విస్తీర్ణం రెండు ఎకరాల 57 సెంట్లు. నమోదు చేయుచున్నందుకు శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మరియు స్థానిక తహసిల్దార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్: సత్తెనపల్లి పట్టణంలోని ఎస్సీ సెల్ నాయకులు ఎల్ రవి, చిలక నరేష్ 9వ వార్డు అధ్యక్షులు బలిజేపల్లి సురేష్ ఆధ్వర్యంలో ఏకుల వెంకటేశ్వరరావు, సరగండ్ల మరియ దాసు, మాలపాటి నవీన్ బాబు, దమ్ము డేవిడ్, తురుమెళ్ళ విజయ బాబు, పిల్లి కిరణ్, పిల్లి భాస్కర్, గనుపల్లి సుజిత్, గుదాల గుణలత, నందిగం జీవన్, రాయల పిచ్చయ్య, తొండ మాను వాసు, మల్లవరపు అశోక్ వీరికి సంబంధించిన 25 కుటుంబాల వారు అధికార వైసీపీ నుండి టీడీపీ పార్టీలోకి చేరారు. వీరిని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి, కన్నా లక్ష్మీనారాయణ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి బడుగు బలహీన వర్గాలకు, దళితులకు టీడీపీ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

జగనన్న విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు జగనన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్‌ను పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ తోటకూర వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరమ్మ శుక్రవారం పంపిణీ చేశారు. మార్చిలో జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు దృష్ట్యా విద్యార్థులు తేలికగా చదువుకొనే విధంగా ప్రభుత్వం అన్ని పాఠ్యపుస్తకాలను కలిపి తయారు చేసిన స్టడీ మెటీరియల్‌ను గుంటూరు జిల్లాలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు పంపించడం జరిగింది.

మధ్యాహ్న భోజనము పరిశీలన

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో సంతగుడిపాడు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం తహసీల్దార్ జి.అంకారావు, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులను, ఉపాధ్యాయులు పనితీరును పరిశీలించి తగు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజన పథకమును పరిశీలించి విద్యార్థులతో కలిసి భోంచేశారు. అనంతరం గ్రామంలో గల అంగనవాడీ కేంద్రమును సందర్శించారు. అక్కడ గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతం నిర్వహించి వారు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్ వైజర్ ఇన్యాసమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

రేపు ఒయాసిస్ స్వచ్ఛంధసంస్థ 17వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఒయాసిస్ స్వచ్ఛంధ సంస్థ 17వ వార్షికోత్సవం జనవరి 7వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు చిలకలూరిపేట పట్టణములోని నన్నపనేని వెంకటరత్నం కళ్యాణమండపములో నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే కందిమళ్ళ జయమ్మ తెలిపారు. శుక్రవారం స్థానిక జయమ్మ హాస్పిటల్ నందు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, పేర్ని వీరానారాయణలు హాజరవుతున్నారని జయమ్మ తెలిపారు. ఈ సమావేశములో ఒయాసిస్ కార్యదర్శి కరణం విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు ఎండి కారీమా, కొలా విజయలక్ష్మి, డాక్టర్ ప్రఫుల్లా, శైలజ, సంధ్య పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు నూతన భవన శంకుస్థాపన

విశాలాంధ్ర-పొన్నూరు : రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు నూతన భవనానికి శంకుస్థాపన శుక్రవారం జరిగింది. నూతన భవన నిర్మాణానికి స్థల దాత అయినంపూడి శ్రీనివాసరావు శివకుమారి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక జీబీసీ రోడ్డులోని చాణక్య స్కూలు ప్రాంగణంలో రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు నూతన భవన నిర్మాణానికి జరిగిన శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ రోటరీ ఐఐఐ క్లబ్ చేస్తున్న సేవలు అమోఘమని అన్నారు. మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా సేవలందించడంలో ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బండారుపల్లి శ్రీనివాసరావు, బోడపాటి రామారావు, కొసరాజు సత్యనారాయణ, పాములపాటి రవీంద్రనాథ్, ఎస్.మేఘనాథ్, కె.రామకృష్ణ, కె.ఆంజనేయులు, ఎ.ఆదిశేషు, రెడ్డి బాబురావు, ఎన్.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గురజాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. No. 205 / 2021
బిట్వీన్ :
యరగాని సీతారామయ్య. ...వాది.
మరియు
నాగబోయిన శ్రీనివాసరావు ...ప్రతివాది.
టు,
నాగబోయిన శ్రీనివాసరావు, S/o.నరసింహారావు, R/o.H.No.2-28, చినకొదమగుండ్ల, కారంపూడి మండలం, పల్నాడు జిల్లా.
పై కోర్టు లో వాది మీపై దావా దాఖలు చేసి మీకు సమనులు ఎన్ని సార్లు పంపినను మీకు ముట్టనందున. శ్రీ కోర్టు వారు నోటీసులు నిమిత్తం ది.12-01-2024వ తేదీన వాయిదా రోజు ఉదయం గం.10:30లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఆరోపణలు ఉన్న ఎడల తెలుపుకొన గలరు లేనిచో మీ పరోక్షమందున తీర్మానించగలరు.
వాయిదా తేది : 12-01-2024.
బి. ఎస్. వి. హనుమంతరావు, సిహెచ్. సురేష్, వాది తరపు న్యాయవాదులు, గురజాల. సెల్: 9491660688.

కార్మికుల న్యాయమైన సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర వినుకొండ: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ ఏఐటీయూసీ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాస రావులు అన్నారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తానని కనీస వేతనం అమలు చేస్తానని సమాన పనికి సమాన వేతనం ఇస్తానని అనేక కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికుల సమస్యలు అనేకమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినను మంత్రులు అధికారులు అనేక వాయిదాలు వేసి చివరకు ముఖ్య మంత్రి ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చటం మా వల్ల కాదని కార్మికులను సమ్మెలోకి నెట్టి వేయడం జరిగిందన్నారు. కార్మికులు సమ్మెలోకి వెళ్లి మూడు రోజులు అయిన సందర్భంగా శుక్రవారం వినుకొండ మునిసిపాలిటీ కార్మికులు చేస్తున్న సమ్మె దీక్షా శిబిరాన్ని జనసేన జిల్లా నాయకులు నిశంకర శ్రీనివాసరావు శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలైన సమాన పనికి సమాన వేతనం, కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్ చేయుట, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వారి అండగా ఉంటామని తెలిపారు. శుక్రవారం నాడు దీక్షా శిబిరంలో ఉన్న మున్సిపల్ కార్మికులు మున్సిపల్ ఆఫీస్ ముందు అర్ధ నగ్న ప్రదర్శన చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మద్దతు తెలియజేసిన వారిలో జనసేన నాసరయ్య, పోలరాజు, ఉషారాణి, శ్రీనివాసు, మున్సిపల్ కార్మికులకు మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక నాయకులు సంపెం గుల అబ్రహం రాజు, పచ్చి గొర్ల యేసు, కంచర్ల కోటేశ్వరావు, సాయి, రాచపూడి ఏసుపదం, సంపెంగుల జాను, దేవమ్మ, గురవమ్మ, కొండమ్మ, నాగరాణి, రాహేలమ్మ, ఏఐటియుసి నాయకులు రాయబారం వందనం, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జున, తదితరులు పాల్గొని సమ్మెకు మద్దతు తెలియజేశారు.

మున్సిపల్ కార్మికులకు మద్దతు తెలిపిన ఏఐటీయూసీ

విశాలాంధ్ర-నరసరావుపేట : మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఏఐటీయూసీ శుక్రవారం మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో రాక ముందు ఎన్నో హామీలు ఇచ్చి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మేము మీతోటే ఉంటాం అని చెప్పి ఇప్పుడు హామీలను విస్మరించడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, మున్సిపల్ యూనియన్ నాయకులు జాక్రం డేవిడ్, దీనమ్మ, కొండమ్మ, రాంబాబు, కోటయ్య, లక్ష్మయ్య, యేసు, హనుమంతు, సైదా, శివ రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి అధికారులంతా సమిష్టిగా పనిచేయాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: గ్రామాల అభివృద్ధికి అధికారులంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ లోతేటి శివ శంకర్ అన్నారు. మండలంలోని కనమర్లపూడి గ్రామంలో గ్రామోద యం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామంలో ప్రతి వీధి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులందరూ కోతులు బెడదతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కోతుల నుండి తమను కాపాడాలని కోరారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ జిల్లా అటవీ శాఖ అధికారికి సమస్య వివరించి తక్షణమే పరిష్కరించాలని అదేశించారు. అలాగే కాలనీల్లో ఇళ్ల నిర్మాణం చేసుకునేటప్పుడు విద్యుత్ వైర్ల సమస్య, పారిశుద్ధ్య సమస్య ఎక్కువగా ఉందని సైడ్ కాలువలు నిర్మించాలని కోరారు. ఈవిషయంపై కలెక్టర్ విద్యుత్ ఏఈకి, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కి తగు సూచనలను చేసి సమస్యను తక్షణమే పరిష్కరిం చాలని తెలిపారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల ఎంపీపీ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల యొక్క శక్తి సామర్థ్యాలను పరిశీలించారు. ఎస్సీ కాలనీలో ఒక గదిలోనే విద్యార్థులను కూర్చోబెట్టి తరగతులను నిర్వహిస్తుండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత లోపిస్తుందనని, తక్షణమే తరగతి గది విభజించి పార్టిషీయన్ చేయించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ని ఆదేశించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం గ్రామోదయం కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ శామ్యూల్, డిఎల్డిఓ వెంకటరెడ్డి, ఎఫ్ఏసి తహసీల్దార్ వేముల వెంకట నాగరాజు, ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య, ఎంఈఓ మద్దికుంట సాంబశివరావు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకే గ్రామోదయం

విశాలాంధ్ర-దుర్గి: గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే గ్రామోదయం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లా నవోదయ నోడల్ ఆఫీసర్, మండల ప్రత్యేకాధికారి కె.సంజీవరావు అన్నారు. మండల పరిధిలోని కాకిరాల, మించాలపాడు, జంగమహేశ్వ రపాడు గ్రామాల్లో గ్రామోదయం శుక్రవారం నిర్వహిం చారు. మండల స్థాయి అధికారుల బృందంతో కలిసి ఆయన ఆయా గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలను సందర్శించారు. బంగారు తల్లి పోగ్రస్ కార్డులు పరిశీలించారు. గర్భవతి, బాలింతలతో ముచ్చడించి పోషకాహారం పద్దార్థాలు అందుతున్నాయా అడిగి తెలుసుకున్నారు. కాకిరాల గ్రామాల్లో చెంచులతో ఆయన మమైకమై రేషన్, ఆధార్ కార్డులు,స్థలాలు, ఇండ్లు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్య ఉందని కాకిరాల, మించాలపాడు గ్రామాల ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తహశీల్దార్ రమేష్ కుమార్, ఎంపీడీవో సమతావాణి, పీఆర్ ఏఈ వెలుగొండారెడ్డి, హౌసింగ్ ఏఈ ఇస్తేరురాణి సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు, ఆరోగ్య సిబ్బంది, విద్యాశాఖ పాల్గొన్నారు.

అంగన్వాడీలను అసభ్య పదజాలంతో అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-మంగళగిరి: అంగన్వాడీలను అసభ్య పదజాలంతో అవమానించిన వైసీపీ సోషల్ మీడియా చెందిన వి. అజయ్ అనే వ్యక్తిపై శుక్రవారం మంగళగిరిలో అంగన్వాడీలు నిరసన ప్రదర్శన చేసి మంగళగిరి పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు గత 25 రోజులుగా తమ సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె చేస్తుంటే అంగన్వాడి వృత్తిపట్ల అసభ్యకరమైన పదజాలంతో పేస్ బుక్‌లోను, వాట్సాప్ లోను పెట్టి మానసికంగా ఇబ్బంది గురి చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అజయ్ అనే వ్యక్తిని వెంటనే విచారించి తగు చర్యలు తీసుకోవాలని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వివి జవహర్లాల్, వై కమలాకర్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. బాలకృష్ణ, అంగన్వాడీ యూనియన్ నాయకులు తిరుపతమ్మ, మేరీ రోజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బోగస్ ఓట్లు తొలగించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బోగస్ ఓట్లు తొలగించి అర్హులందరికీ ఓట్లు ఉండేలా చూడాలని సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పీఎస్ మూర్తి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఓటర్ల జాబితాలను సక్రమంగా రూపొందించాలని విజ్ఞప్తి చేస్తూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎస్ మూర్తి మాట్లాడుతూ గుంటూరు సిటీ, జిల్లాకు సంబందించిన ఓటర్ల జాబితాలో పెద్ద సంఖ్యలో తప్పుల తడకలు కొనసాగుతున్నాయని, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తే 15శాతం ఓట్లు తొలగించాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 22న విడుదల కానున్న ఓటర్ల తుది జాబిత దోష రహితంగా రూపొందించాలని, క్లైయిమ్‌లు, అభ్యంతరాలను పక్షపాత రహితంగా పరిష్కరించాలని కోరారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ టెక్నాలజీ ఇంత అభివృద్ధి చెందినా ఓటర్ల జాబితాల్లో మృతుల పేర్లు, డబుల్ ఎంట్రీలు, బోగస్ ఓట్లు కొనసాగటం దారుణమని ఆవేదన వ్యక్తంచేశారు.

సీనియర్ జర్నలిస్ట్, సీపీఐ నాయకులు కేకే కన్నుమూత

విశాలాంధ్ర-సత్తెనపల్లి: సీనియర్ జర్నలిస్టు, గాయకుడు, సీపీఐ సత్తెనపల్లి నియోజకవర్గ కోశాధికారి, కె.కె మూర్తి శుక్రవారం అకస్మికంగా కన్నుమూశారు. నాలుగు దశాబ్దాల కాలంలో అయన అనేక దినపత్రికలలో విలేకరిగా పనిచేశారు. జర్నలిస్టు యూనియన్‌లో అనేక భాద్యతలు నిర్వహించారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ కోశాధికారిగా అయన ప్రస్తుతం పనిచేస్తున్నారు. సత్తెనపల్లి ప్రాంతంలో కే కే గా పిలువ బడే అయన అసలు పేరు కోట కృష్ణమూర్తి. పట్టణంలో అనేక స్వచ్ఛంద సంస్థలలో సంబంధాలు కలిగి మంచి పేరు సంపాదించారు. జర్నలిస్టు యూనియన్ సత్తెనపల్లి ప్రాంత నిర్మాణంలో అనేక సేవలంది ంచారు. కేకే ఆకస్మిక మరణం పార్టీకి ఎంతో లోటని నియోజకవర్గం సీపీఐ నాయకులు న్యాయవాది నరిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. కేకే మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఏఐటీయూసీ నాయకులు కంబాల శ్రీనివాస్, మస్తాన్, సీపీఐ నాయకులు ఇర్మియ, వేద విద్యా సంస్థలు తరుపున చింతాడ రమేష్, కళాకారులు, రాజకీయ పార్టీల నాయకులున్నారు.

విశాలాంధ్ర-అమరావతి: సీనియర్ జర్నలిస్టుగా, ప్రముఖ సినీ గాయకులుగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సత్తెనపల్లి గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతూ ప్రజల హృదయాల్లో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న కే కృష్ణమూర్తి (కేకే) హఠాత్ మరణం జీర్ణించుకోలేనిదని, ఆయన మరణం కళారంగానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, పెద్దకూరపాడు ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు మునుగోటి శ్రీనివాసరావు అన్నారు. సినీ సంగీతానికి ప్రాధాన్యతిస్తూ, ప్రజల తో మమేకమవుతూ నవ్వుతూ పలకరిస్తూ కళాకారుడుగా కడతేరిన కేకే ఆత్మ శాంతి చేకూరాలని వారి మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.

అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఈపూరు: గత 25 రోజులుగా అంగన్వాడీలు ఆందోళనలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని ఏఐటీయూసీ వినుకొండ నియోజక వర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు శుక్రవారం ఏఐటీయూసీ నాయకులు శుక్రవారం తమ మద్దతు తెలిపారు. మండల కేంద్రమైన ఈపూరు ఐసిడిఎస్ కార్యాల యం వద్ద అంగన్వాడీల దీక్ష శిబిరానికి ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావుతో కలిసి ఊట్ల రామారావు, చిలకబత్తిన సత్యానందం, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జున చేరుకొని తమ సంఘీభావాన్ని తెలిపారు. బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడీలు తమ న్యాయమైన కోరికలు పరిష్కరించాలని నిరసన తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదన్నారు. ప్రభుత్వం సమస్యలకు పరిష్కారం చూపకుండా సమ్మె విచ్ఛిన్నం చేయాలనుకోవటం తగదన్నారు. బెదిరింపులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. భద్రత లేని బ్రతుకులు చాలిచాలని వేతనంతో ఇంకా ఎన్ని ఏళ్ళు పనిచేయాలి అని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణం ప్రభుత్వం చర్చలు జరిపి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తున్న పారేపల్లి మహేష్

విశాలాంధ్ర-మంగళగిరి : రేవేంద్రపాడు గ్రామంలో గురువారం కూలడానికి సిద్ధంగా ఉన్న వంతెనను ఎదురు బొంగులతో సైడ్ వాల్ నిర్మించి తన ఉదారతనాన్ని చాటుకున్న పారేపల్లి మహేష్ శుక్రవారం రేవేంద్రపాడు గ్రామంలో ఊరికి దూరంగా గల వైఎస్సార్ కాలనీలో గత కొన్ని సంవత్సరాల నుంచి బొందిలి కులస్తులు కుటుంబం నివసిస్తుంది. పాత గుడ్డలు అమ్ముకుంటూ జీవనం సాగించే సమాన్ కుమారి అనే పేరుగల ఒక వితంతువు కాళ్లు చేతులు సరిగా లేని దివ్యాంగులైన ఇద్దరు కుమార్తెలు సమాన్ కోటమ్మ, సమాన్ కోటేశ్వరిలతో గత 30 సంవత్సరాలుగా భోజనాలలో విస్తర్లు ఎత్తుతూ పోషించుకుంటూ ఉంటుంది. వీరిద్దరే కాక దివ్యాంగురాలైన ఇంకొక కూతురు మూడు నెలల క్రితం అనారోగ్యం కారణంగా చనిపోయింది. ఈ క్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ వీరి గురించి తెలుసుకొని గత కొన్ని నెలలుగా వారి కుటుంబానికి సరిపడా సరుకులు విజయా చారిటబుల్ ట్రస్ట్ కాగితాల స్వాతి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మాదు నాగదుర్గల ద్వారా అందిస్తూ వచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మర క్రాంతి కుమార్, కొల్లూరు హనుమంతరావు, వుడతా శ్రీనివాస్, తిరువీధుల కిరణ్, ఆలా శివాజీ, మంద్రు సత్యనారాయణ, ఎనుముల నరసింహారావు, కొమ్మాకుల విజయభాస్కర్, అలా సాంబయ్య, ఉప్పాల ఆనందబాబు, మాదు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై ప్రజలతో పాటు నాయకుల్లో కూడా వ్యతిరేకత

- పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ కోవెలమూడి రవీంద్ర

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజలతో పాటు, వైసీపీ నాయకుల్లో కూడా వ్యతిరేకత మొదలైందని, ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి విపరీతంగా ప్రజాధనాన్ని దోచుకున్నాడు తప్ప ప్రజలకు చేసిందేమి లేదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర విమర్శించారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. కోవెలమూడి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చేసిందేమి లేకపోగా... వారిని అణగద్రొక్కే కార్యక్రమాలు చేసారన్నారు. ముఖ్యమంత్రితి వాడుకొని వదిలేసే నైజం అని, అందుకే ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు గుడ్ బై చెప్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజానీకం ముఖ్యమంత్రికి తగిన బుద్ది చెబుతారని అన్నారు.

అంగన్‌వాడీల న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గత 24 రోజుల నుంచి చేపట్టిన నిరసన కార్యక్రమ శిబిరాన్ని వివిధ దళిత బహుజన, ప్రజా సంఘాల నాయకులు ప్రతినిధులు సందర్శించి అంగన్వాడీ మహిళల పోరాటానికి తమ పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం నేత నాదెండ్ల బ్రహ్మయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గడచిన నాలుగున్నర సంవత్సరాలుగా నవరత్నాలు పేరుతో ప్రజలను మభ్యపెడుతూ అంగన్వాడి, మున్సిపల్ వర్కర్ల వేతనాలు పెంచలేదని, అలాగే భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించిన సూత్రాలను పాటించకుండా తమ న్యాయమైన సమస్యలను పరిష్కారం కోరుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న మహిళల పట్ల మొండిగా వ్యవహరించడం శోచనీయమన్నారు. చట్టపరంగా వారికి రావలసిన గ్రాట్యూటీ,పెన్షన్ తదితర న్యాయమైన హక్కులను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మద్దతు తెలిపిన వారిలో విప్పర్ల ముత్తయ్య, నల్లపు నీలాంబరం, మీగడ జాన్‌బాబు, సుధాకర్, పోతురాజు, సిఖా సురేష్, తోట కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలం కావడం తోనే తప్పని సరిగా సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామ సుబ్బాయమ్మ తెలిపారు. శుక్రవారం మూడో రోజు మున్సిపల్ కార్మికుల సమ్మె కొనసాగింది. సీపీఐ కార్యాలయంలో సమావేశమైన కార్మికులు భవిష్యత్తు కార్యచరణ సిద్ధం చేసుకున్నారు. అనంతరం కార్యాలయం వద్ద నుంచి పట్టణంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం దిగొచ్చి తమ డిమాండ్లు పరిష్కరించేంత వరకూ పోరాటం సాగిస్తామన్నారు. నాగబైరు రామ సుబ్బాయమ్మ మాట్లాడుతూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఫెన్షన సౌకర్యం కల్పించాలని, ఇంజనీ రింగ్ కార్మికులకు హెల్త్, రిస్క్ ఆలవెన్సులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించపోతే రానున్న రోజుల్లో సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కోమరగిరి చెంచయ్య, కార్యదర్శి యోగయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆవుల పోతురాజు, పెద్ద నాగేశ్వరరావు, పి అక్కులయ్య, జయరామ్, బాలస్వామి, సురేష్, అంజయ్య, వై నారాయణ, మార్తమ్మ, లక్ష్మి, అంకమ్మ, తిరుపతయ్య, శివయ్య పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర వినుకొండ : స్థానిక నరసరావుపేట రోడ్డులోని విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో శుక్రవారం భవన ఆవరణలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కీర్తి శేషులు గాండ్ల మూలసుబ్బయ్య శ్రీమతి చెంచమ్మల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు జి. నాగేంద్రుడు సామ్రాజ్యంల సౌజ న్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భువనగిరి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు మక్కెన. మల్లికార్జునరావు ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్ర మంలో అవ్వారు కోటేశ్వరరావు, కృష్ణమూర్తి వైవి. సుబ్బయ్య శర్మ, ఎం.వి.శర్మ, బిపి ఎస్ శంకర్రావు, రామాంజనేయులు, శేషయ్య, రాఘ వయ్య, అల్లా బక్షు, వెంకటస్వామి, సిహెచ్ రఘు, రామలింగేశ్వరరావు, శంకర్రావు, మస్తాను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మండల కమిటీని ఎన్నుకున్నారు. మంగళగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో 9 మందిని మండల కమిటీగా ఎన్నుకోగా వారికి నియామక పత్రాలను అందజేశారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పాల శ్రీరామ్ మూర్తి సమక్షంలో ఉపాధ్యక్షులు పసుపులేటి నాగయ్య, కార్యదర్శి షేక్ మాలిక్‌లు నియామకమయ్యారు. ఈ మేరకు వారిని అభినందించి, నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంటేటి జీవన్ సాగర్, రెమినిశెట్టి హనుమంతరావు, పోరుమాల రాధిక, ఆర్ల వెంకటస్వామి, గోలి సాంబశివరావు, తాడిపోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెనుమాకలో వైఎస్సార్ పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని పెనుమాక గ్రామ సచివాలయంలో శుక్రవారం వైఎస్సార్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వైసీపీ ఎంటీఎంసీ నగర అధ్యక్షులు దొంతి రెడ్డి వేమారెడ్డి పాల్గొని వైఎస్సార్ పెన్షన్ కానుకను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మేకా శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ పచ్చల విజయ్ కుమార్, విజయ్ భాస్కర్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, సాంబిరెడ్డి, మోషే, బండి సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

తెనాలిలో రైతుబజార్ల పరిశీలన

విశాలాంధ్ర-తెనాలి : శుక్రవారం పురపాలన శాఖ రీజినల్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు తెనాలి పట్టణంలోని రైతుబజార్లను పరిశీలించారు. ఔట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేస్తున్న దృష్ట్యా అదనపు పనివారలతో పని చేయించి పట్టణంలో ఎక్కడా చెత్తను లేకుండా చూడాలని, డోర్ టు డోర్ కలెక్షన్ చెత్తను క్లాప్ ఆటోల ద్వారా సేకరించి ప్రజలకు శానిటేషన్ పరంగా అసౌకర్యం కలిగవద్దని ఆయన తెలిపారు. మున్సిపల్ కమీషనర్ యం. జశ్వంతరావు, శానిటరి ఇన్‌స్పెక్టర్లు, ఎ.రామచంద్రరావు, డి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు : తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త కార్యక్రమాలు అందించడంలో ముందుండే జీ తెలుగు ప్రతిభావంతులను ప్రోత్సహించడంలోనూ తన పాత్ర పోషిస్తుంది. జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్య క్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్‌తో మీ ముందుకు వచ్చేస్తోంది. ఈసారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోంది. చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్లను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్‌తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. పిల్లల్లోని టాలెంట్‌ను ప్రతిబింబించేలా 2 నిమిషాల నిడివి గల వీడియోను DramaJuniors S7 Auditions. Zee5.comలో పోస్ట్ చేయాలి. లేదా 9100054301 dramajuniors season7@gmail.com కూడా పంపించవచ్చు. లిప్ సింక్ ఉన్న వీడియోలు పరిగణనలోకి తీసుకోబడవని గమనించాలి.

భవిష్యత్‌పై ఆశ కలిగించాలి



విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు అధ్యాపకులుగా, కౌన్సిలర్లుగా వారికి భవిష్యత్ మీద ఆశ కలిగించాలని ఐఎన్ఎల్‌పీ(ఇంటర్నేషనల్ న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రామ్) ప్రెసిడెంట్ విశేష్ అన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీలోని సోషల్ సైన్సెస్ అండ్ హుమానిటీస్, అకాడమీ ఫర్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్, ఐక్యూఏసీ, ఏపీఏ ఇండియాల సంయుక్త ఆధ్వర్యంలో 'ఎంపవరింగ్ త్రూ ప్రివెన్షన్-ప్రొఫెషనల్ ట్రెనింగ్ ఆన్ లైఫ్-సేవింగ్ ఎడ్యుకేషన్' అనే అంశంపై మూడు రోజుల పాటు అధ్యాపకులకు, కౌన్సిలర్‌లకు నిర్వహించే వర్క్ షాప్‌ను ఘనంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విశేష్ మాట్లాడుతూ అధ్యాపకులుగా మీరందరూ విద్యార్థులను ఎప్పుడు కూడా సరికొత్తగా ఆలోచించే విధంగా ప్రోత్సహించాలన్నారు. జీవీఏ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైకాలజీ ఫౌండర్, క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ గోగి మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థుల సమస్యలను గుర్తించడంతో పాటు వారి భావోద్వేగాలను అర్థం చేసుకుని సునిశితంగా పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీఏఐ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్రిష్ణ భరత్, నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ జి.రాజేశ్వరరావు, నేషనల్ సెక్రటరీ రవిభార్గవ్, ఏపీఏఐ ఏపీ కమిటీ ప్రెసిడెంట్ ఎమ్‌పీ జానకిరామ్, వైస్ ప్రెసిడెంట్ పీవీవీ ప్రసాద్, ట్రెజరర్ అత్తోట తేజ, వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.